RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
గురువారం । 13 । ఆగస్టు । 2026

# డాక్టర్ వాసిరెడ్డి రమేష్‌బాబుకు మొక్కతో జన్మదిన శుభాకాంక్షలు



**కొత్తగూడెం, ఆగస్టు 12 (తెలంగాణ వాణి):**
గత అర్ధ శతాబ్దంగా కొత్తగూడెంతో పాటు పలు ప్రాంతాల ప్రజలకు వైద్య, సామాజిక సేవలు అందిస్తున్న ప్రముఖ సీనియర్ సర్జన్ డాక్టర్ వాసిరెడ్డి రమేష్‌బాబు జన్మదినం సందర్భంగా ప్రకృతి ప్రేమికులు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం కొత్తగూడెం పోస్ట్‌ఆఫీస్ సెంటర్‌లోని నవీన్ నర్సింగ్ హోమ్‌లో డాక్టర్ రమేష్‌బాబును శాలువాతో సత్కరించి మొక్కను అందజేశారు. వైద్య సేవలతో పాటు సామాజిక సేవలు, ప్రకృతి పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో ప్రకృతి ప్రేమికులు, సామాజిక సేవకులు తదితరులు పాల్గొన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య, ప్రకృతి వైద్యులు జి.సుగుణారావు, చిన్నారి మొక్కల ప్రేమికురాలు నైనికా రజువా, ప్రకృతి ప్రేమికులు దశరథ్ రజువా, గోరింట్ల శోభారాణి, ఝాన్సీ లు పాల్గొన్నారు

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

## - సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు






**అశ్వారావుపేట, ఆగస్టు 12 (తెలంగాణ వాణి):**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్రల ముగింపు సందర్భంగా అశ్వారావుపేటలో బుధవారం భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు కనీస మద్దతు ధర గ్యారంటీ చట్టం తీసుకురావాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి కార్మిక హక్కులను పరిరక్షిం చాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలో అవకతవకలు, ప్రశ్న పత్రాల లీకేజీపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు, కార్మికులు, యువత సమస్యలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్, గ్యాస్ ధరలను నియం త్రించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయా లని హేమంతరావు కోరారు. రైతు భరోసా, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు తదితర హామీలను అమలు చేయాలని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా మాట్లాడుతూ పేదల ఇళ్లు, గుడిసెల తొలగింపును నిలిపివేయాలని, ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని కోరారు. ప్రజల హ క్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం కల్లూరి వెంకటేశ్వర్లు మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరిరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, నరాటి ప్రసాద్, చంద్ర నరేంద్ర కుమార్, చంద్రగిరి శ్రీని వాసరావు, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వీసం శెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, ముప్వా వెం కటేశ్వర్లు, కందుల భాస్కర్, ఫహీం, ప్రజాసంఘాల జిల్లా బా ధ్యులు భూక్యా శ్రీనివాస్, వరక అజిత్, వేము కొండల రావు, నిమ్మల రాంబాబు, రత్నకుమారి, విజయ్, రామకృష్ణ కార్పొరే టర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో ఉద్యోగుల క్వార్టర్స్ కేటాయింపునకు కౌన్సెలింగ్



**కొత్తగూడెం, ఆగస్టు 12 (తెలంగాణ వాణి):**
సింగరేణి కొత్తగూడెం ఏరియాలో ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగుల క్వార్టర్స్ కేటాయింపునకు బుధవారం రుద్రంపూర్‌లోని ఆర్‌సీఓఏ క్లబ్‌లో సీనియారిటీ ప్రాతిపదికన కౌన్సెలింగ్ నిర్వహించారు. యాజమాన్యం, కమిటీ సభ్యులు, యూనియన్ ప్రతినిధులు, సంబంధిత అధికారుల సమక్షంలో ఎన్‌సీ, ఎంసీ, ఎన్‌హెచ్, సీ–2, టీ–2, ఎండీ, ఎన్‌బీ, ఏ–టైప్ క్వార్టర్స్ కేటాయింపు ప్రక్రియ చేపట్టారు. అర్హతలు, ప్రాధాన్యత క్రమం, కేటాయింపు విధానాన్ని ఉద్యోగులకు వివరించారు. మొత్తం 59 మంది ఉద్యోగులు కౌన్సెలింగ్‌కు నమోదు చేసుకోగా, 14 మంది క్వార్టర్స్ ఎంపిక చేసుకున్నారు. 36 మంది గైర్హాజరు కాగా, 9 మంది క్వార్టర్స్‌పై ఆసక్తి చూపలేదు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం ఎం. గోవిందరావు, పర్సనల్ మేనేజర్ ఎల్.తిరుపతి, ఏజీఎం (సివిల్) రామకృష్ణ , డివైపిఎం జి. హరీష్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కార్మిక నేత కె.ఎల్. మహేంద్ర వర్ధంతి వేడుకలు




**కొత్తగూడెం, ఆగస్టు 12 (తెలంగాణ వాణి):**
సింగరేణి కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన కార్మిక నేత కె.ఎల్. మహేంద్ర సేవలు చిరస్మ రణీయమని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ అన్నారు. కె.ఎల్. మహేంద్ర 19వ వర్ధంతి సందర్భంగా బుధవారం కొత్తగూడెంలోని శేషగిరి భవన్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంగ వెంకట్ మాట్లాడుతూ సింగరేణి లాభాల్లో కార్మికులకు వాటా కల్పించేందుకు పోరాడి 10 శాతం లాభాల వాటా సాధించడంలో కె.ఎల్. మహేంద్ర కీలక పాత్ర పోషించారని తెలిపారు. కార్మికుల భవిష్యత్ భద్రత కోసం పెన్షన్ సౌకర్యం సాధించడంలోనూ ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. వేతనాలు, ఉద్యోగ భద్రత, సంక్షే మం, కార్మిక హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటాలు నేటి కార్మిక ఉద్యమానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రచార కార్యదర్శి వీర స్వామి, బ్రాంచ్ కార్యదర్శులు రమణమూర్తి, గట్టయ్య, ఉపా ధ్యక్షులు క్రిస్టోఫర్, సహాయ కార్యదర్శి రాము, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్ , నాగయ్య, పిట్ కార్యదర్శిలు మధు కృష్ణ, భుక్య రమేష్, కమల్, సురేందర్,నాయకులు మాతంగి లింగయ్య ,బండారి మల్లయ్య, మండల రాజేశ్వరరావు, సాధనాల రమేష్, సోమయ్య, రమేష్, నర్సయ్య, పాల్గొన్నారు.

# 41వ రోజుకు చేరిన కేటీపీఎస్ ఉద్యోగుల నిరసనలు



**పాల్వంచ (తెలంగాణ వాణి)**
తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు కేటీపీఎస్‌లో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యో గుల నిరసనలు 41వ రోజుకు చేరాయి. బుధవారం అంబేడ్కర్ సెంటర్‌లో ఉద్యోగులు భారీ ప్రదర్శన నిర్వహించి ప్రభుత్వ విధా నాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లోని యాష్, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ల ప్రైవేటీకరణ ప్రతిపా దనను ఉపసంహరించుకోవాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ నిరసనలో టీఎస్ పిఈ జేఏసీ చైర్మన్ రాజేందర్, కన్వీనర్ ఎస్.కె. యస్మీన్, జేఏసీ నాయకుల ఉమామహేశ్వర రావు బ్రహ్మాజీ, మడకం శ్రీనివాసరావు రాజేష్, తిరుపతి, అఖిల్, మధు బాబు, మహేష్, రఘువీర్, డోలి శ్రీనివాస రావు, రాధాకృష్ణ, కేశబోయిన కోటేశ్వరరావు వెంపటి వెంకటేశ్వర్లు, నరసింహారావు, సయ్యద్, సంపత్, చంద్ర కళాధర్, భాగ్యరాజు, పావని, లక్ష్మి, వాహిని తదితరులు పాల్గొన్నారు.

# మారుపేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలి: కాపు కృష్ణ



**కొత్తగూడెం, ఆగస్టు 12 (తెలంగాణ వాణి):**
సింగరేణి సంస్థలో కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న మారుపేర్ల సమస్యను తక్షణమే పరిష్కరించి అర్హులైన డిపెండెంట్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం కొత్తగూడెంలోని సింగరేణి హెడ్‌ఆఫీస్ ఎదుట మారుపేర్ల సమస్య పరిష్కారం కోరుతూ డిపెండెంట్లు చేపట్టిన నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కాపు కృష్ణ మాట్లాడుతూ సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న మారుపేర్ల కేసులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. విజిలెన్స్ కేసులను పరిష్కరించి వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, మారుపేర్ల కారణంగా ఉద్యోగాలు కోల్పోతున్న కార్మికుల పిల్లలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. భూపాలపల్లి సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండు నెలల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, మూడేళ్లు గడుస్తున్నా సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని, సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి వశీకర్ల కిరణ్, సెంట్రల్ కమిటీ సభ్యులు కంచర్ల శ్రీనివాస్,కాగితపు విజయ్ కుమార్, బ్రాంచ్ సెక్రెటరీలు రవివర్మ, శివ, ఫిట్ సెక్రెటరిలో సూర్యనారాయణ వెంకటేశ్వర్లు, అన్వర్, రంజిత్, నవీన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ 31, 33 డివిజన్లలో రచ్చబండ





**పాల్వంచ ఆగస్టు 12 (తెలంగాణ వాణి)**
కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ 31, 33 డివిజన్లలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవి ప్రసన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్యం, వీధి దీపాలు, రహదారులు, డ్రైనేజీలు, విద్యుత్ స్తంభాలు, కోతులు, కుక్కల బెడద తదితర సమస్యలను ప్రజలు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, కొత్త చేయూత పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని దేవి ప్రసన్న కోరారు. వర్షాకాలంలో విషజ్వరాలు ప్రబలకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో 33వ డివిజన్ కార్పొరేటర్ బాలు నాయక్, 31వ డివిజన్ ఇన్‌చార్జి కోటి నాయక్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితా కుమారి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ కాంగ్రెస్ నాయకులు చింతలపూడి రాజశేఖర్ 33 వ డివిజన్ , 31వ, డివిజన్ ప్రజలు కాంగ్రెస్ నాయకులు అత్యధికంగా పాల్గొనడం జరిగింది.

# మారుపేర్ల కార్మికుల కుటుంబాలను వేధించడం సరికాదు



## విజిలెన్స్ అత్యుత్సాహం తగ్గించాలి: ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్

**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 12 (తెలంగాణ వాణి)**
సింగరేణిలో మారుపేర్లు, విజిలెన్స్ కేసులకు సంబంధించిన కార్మికుల డిపెండెంట్లకు ఉద్యోగాలు కల్పించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కోసం డిపెండెంట్లు చేపడుతున్న నిరసన దీక్షకు ఏఐటీయూసీ అండగా ఉంటుందని తెలిపారు. మంగళవారం సింగరేణి ప్రధాన కార్యాలయం వద్ద కొనసాగుతున్న నిరసన దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎనిమిదేళ్లుగా మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కారణంగా డిపెండెంట్ల ఉద్యోగాల సమస్య పెండింగ్‌లో ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వన్‌టైం సెటిల్‌మెంట్ ద్వారా సమస్య పరిష్కరించే ప్రయత్నం జరిగినప్పటికీ ప్రభుత్వం మారడంతో మళ్లీ పెండింగ్‌లో పడిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కోల్‌బెల్ట్ ప్రాంతంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సమస్యను పరిష్కరించాలని కోరారు. సింగరేణి యాజమాన్యం అడ్వకేట్ జనరల్‌కు లేఖ రాసినట్లు చెబుతోందని, ప్రభుత్వం చొరవ తీసుకుని న్యాయపరమైన అడ్డంకులను తొలగిస్తే డిపెండెంట్లకు ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉందన్నారు. విజిలెన్స్ కేసుల



విషయంలో అత్యుత్సాహం ప్రదర్శించకుండా కార్మికులు, వారి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేయడం మానుకోవాలని సూచించారు. సమస్య పరిష్కారం కోసం కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు ఏకతాటిపైకి వచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. కాగా, నిరసన దీక్ష చేస్తున్న వారికి ఏఐటీయూసీ నాయకులు నిమ్మరసం అందించి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శులు రమణమూర్తి, గట్టయ్య, ఉపాధ్యక్షులు క్రిస్టోఫర్, సహాయ కార్యదర్శి రాము, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, భరణి, పిట్ కార్యదర్శులు మధు కృష్ణ , కమల్, నరేష్, బండారి మల్లయ్య, మండల రాజేశ్వరరావు, నాగయ్య, గావిని, నాగరాజు, మారుపేర్లువిజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జీఎం అజయ్‌కుమార్‌కు సన్మానం



**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 12 (తెలంగాణ వాణి)**
సింగరేణి కాలరీస్ బీసీ, ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన జీఎం సెక్యూరిటీ, వెల్ఫేర్ అండ్ సీఎస్ఆర్‌గా బాధ్యతలు స్వీకరించిన కే. అజయ్‌కుమార్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా సెక్యూరిటీ విభాగంలో ఖాళీగా ఉన్న సీనియర్ ఇన్‌స్పెక్టర్, జూనియర్ ఇన్‌స్పెక్టర్, జమేదార్ పోస్టులను భర్తీ చేయాలని, అలాగే కార్మికులకు సెక్యూరిటీ గార్డులుగా అంతర్గత నియామకాలు చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. సమస్యలపై జీఎం సానుకూలంగా స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ. నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ నల్లపూరి రమేష్, డిప్యూటీ జనరల్ మేనేజర్ గోలి వెంకటేశ్వర్లు, కార్పొరేట్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్, బ్రాంచ్ కమిటీ నాయకులు జల్లారం శ్రీనివాస్, కొత్త శ్రీనివాసరావు, బొంతు శ్రీనివాస్, బి. సురేష్, టి. కృష్ణ ప్రసాద్, ఫీట్ కమిటీ నాయకులు జి. హనుమంత రాజు, జి. సతీష్, కుక్కల శ్రీనివాసరావు, కె. శివకుమార్, డి. నరేష్, ఆర్. శ్రీనివాసరావు, వి. ప్రభాకర్, ఆర్. చంద్రశేఖర్, సి. హెచ్. రమేష్, ఆర్. రాజకొమురయ్య, ఆర్. నరేష్, జి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలి

## డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఎం. రాజేందర్

## యువత సాధికారతకు న్యాయ అవగాహన





**కొత్తగూడెం, ఆగస్టు 12 (తెలంగాణ వాణి)**
అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) ఆధ్వర్యంలో రుద్రంపూర్ ప్రభుత్వ ఐటీఐలో నల్సా 'జాగృతి' పథకం, సైబర్ నేరాలపై న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఎం. రాజేందర్ పాల్గొని యువతకు ఉచిత న్యాయ సేవలు, హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పిం చారు. చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. సైబర్ క్రైమ్ సీఐ జితేందర్ సైబర్ మోసాలు, ఓటీపీ, ఫిషింగ్, యూపీఐ, బ్యాంకింగ్ మోసాలపై విద్యార్థులకు అవ గాహన కల్పించారు. అపరిచితులకు ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్, బ్యాం కు వివరాలు వెల్లడించవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జి.మహేశ్వరరావు, న్యాయ వాదులు కునుషోత్ నవీన్,లావుడ్యా రమేష్ ప్రభుత్వ ఐటీఐ కళా శాల ప్రిన్సిపాల్ గోనెలా రమేష్, సీనియర్ అసిస్టెంట్ ఆర్.కిషోర్ సిబ్బంది సోడే ఆనంద్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
గురువారం | 13 | ఆగస్టు | 2026

# గ్రామస్థాయి నుంచే కాంగ్రెస్ బలోపేతం

**నియోజకవర్గంలో గ్రామ శాఖ కమిటీల ఏర్పాటు**

**డీసీసీ ప్రధాన కార్యదర్శి మూల్పురి పెద్దబాబు**





**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 12 (తెలంగాణ వాణి)**
గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ శాఖ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మూల్పురి పెద్దబాబు తెలిపారు. టీపీసీసీ, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు లక్ష్మీదేవిపల్లి మండలంలో పార్టీ గ్రామ శాఖ కమిటీల ఏర్పాటు కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా లక్ష్మీదేవిపల్లి, లోతువాగు, హమాలీ కాలనీ, సంజయ్‌నగర్, ప్రశాంతినగర్, అశోక్‌నగర్, శ్రీనగర్ గ్రామాలకు సంబంధించి ఏడు కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మూల్పురి పెద్దబాబు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే లక్ష్మీదేవిపల్లి మండలంలో ఏడు గ్రామ శాఖ కమిటీలను ఏర్పాటు చేశామని, సుజాతనగర్, చుంచుపల్లి, పాల్వంచ మండలాల్లో గ్రామ శాఖలు, కొత్తగూడెం పట్టణంలో డివిజన్ కమిటీల ఏర్పాటు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం మండల, పట్టణ కమిటీలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పార్టీ బలోపేతానికి మండల, పట్టణ, గ్రామ స్థాయి నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్పురి పెద్దబాబు అధికార ప్రతినిధి వై.శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు మంద హనుమంతు, ఎస్కే. జానీ పాషా, జనరల్ సెక్రెటరీలు పైడా రాజేంద్రప్రసాద్, శెట్టి నాగార్జున, జిల్లా పార్టీ కోశాధికారి కొదుమూరి శ్రీనివాసరావు, వడ్డే సతీష్, కాంగ్రెస్ నాయకులు పూనెం శ్రీనివాస్, కొంపెల్లి వీరయ్య, ఎండీ.గౌస్ పాషా, సర్పంచులు తాటి.అనిత, తాటి.బాలకృష్ణ, అజ్మీరా.లైలా, ఉపసర్పంచ్ లు మహేష్, తాటి.పద్మ, తాటి.తిరుమలేశ్, కుంజ.సూరిబాబు, దయ్యాల.సమ్మయ్య, పడాల. రమ, దంసలపూడి.సరిత, దుర్గారావు, ఫహీం, తాళ్ళపల్లి. రాజుగౌడ్, వంక.పాపమ్మ, ముడిగ.నాగమణి, పూణె. నాగమణి, పి.వెంకటేశ్వర్లు, పూనం.రాములు, గుడివాక కవిత, అక్బర్, డి .సురేశ్, మహబూబ్, బోల్లు.శ్రీను, కాక, పి మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఘనంగా బిఆర్ఎస్ నాయకులు కూసన జన్మదిన వేడుకలు



**కొత్తగూడెం, ఆగస్టు 12 (తెలంగాణ వాణి)**
చుంచుపల్లి మండల పరిధిలోని బాబు క్యాంప్ గ్రామ మాజీ ఎంపీటీసీ , టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కూసాన వీరభద్రం 64వ జన్మదిన వేడుకలను వారి స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు . పలువురు నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలను ఎన్నో జరుపుకోవాలని , కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్చాలు అందజేస్తూ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటు అతిథులు పాల్గొన్నారు.

# కూలీల ప్రాణాలతో చెలగాటమా?

**పురుగుమందు పిచికారీతో 14 మంది అస్వస్థత**

**పొలంలో కూలీలు ఉండగానే స్ప్రే చేశారన్న ఆరోపణలు**

**ఘటనపై వ్యవసాయ శాఖ అధికారుల స్పందన కరువు?**

**సుజాతనగర్, ఆగస్టు 12 (తెలంగాణ వాణి)**
పంట పొలంలో వ్యవసాయ కూలీలు పనిచేస్తుండగానే పురుగుమందు పిచికారీ చేయడంతో 14 మంది కూలీలు అస్వస్థతకు గురైన ఘటన సుజాతనగర్ మండలం కొత్త అంజినాపురంలో కలకలం రేపింది. బాధితుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలోని ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు.

**కూలీలు పనిచేస్తుండగానే స్ప్రే?**
పొట్ట కూటి కోసం పొలం పనులకు వెళ్తే ప్రాణాల మీదకు వచ్చిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలు అందించిన సమాచారం ప్రకారం రెండు రోజుల క్రితం కొత్త అంజినాపురంలో నర్రా అజయ్‌కు చెందిన పంట పొలంలో పని చేసేందుకు కొత్తగూడెం గొల్లగూడెం ప్రాంతం నుండి వెళ్లిన 14 మంది అక్కడ పని చేస్తున్న సమయంలో టమాట పంటకు ఒమిటే పురుగుమందు పిచికారీ చేసినట్లు తెలిపారు. తాము పని చేసే వరకు ఆగమని చెప్పిన వినకుండా స్ప్రే చేసారని, దీంతో స్ప్రే తుంపర్లు కూలీల కళ్లలో, ముక్కుల్లో పడటంతో పాటు పురుగుమందు వాసనను పీల్చడంతో పలువురికి అస్వస్థత ఏర్పడినట్లు సమాచారం. పొలంలోనే ఒకరు అస్వస్థత గురవ్వగా, పనులు





ముగించుకుని ఇళ్లకు వెళ్లిన తర్వాత కొందరికి వాంతులు, విరేచనాలు తదితర అనారోగ్య లక్షణాలు కనిపించడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు.

**14 మందికి ఆస్పత్రిలో చికిత్స**
పరిస్థితి విషమించడంతో బాధితులను కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మొత్తం 14 మంది కూలీలకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. వీరిలో ఒకరికి పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఎవరికీ ప్రాణపాయం లేదని వైద్య సిబ్బంది వెల్లడించారు.

**నిబంధనలు పాటించారా?**
కూలీలు పొలంలో పనిచేస్తున్న సమయంలోనే పురుగుమందు పిచికారీ చేయడంపై తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సాధారణంగా పురుగు మందుల వినియోగంలో భద్రతా జాగ్రత్తలు పాటించడం, పిచికారీ సమయంలో కూలీలు పొలంలో లేకుండా చూడటం వంటి చర్యలు కీలకం. అయితే ఈ ఘటనలో నిబంధనలు పాటించారా? అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది.

**వ్యవసాయ అధికారులకు పట్టదా?**
14 మంది కూలీలు అస్వస్థతకు గురైన ఘటన అసలు వ్యవసాయ శాఖ అధికారులకు తెలుసా? లేదా? తెలిస్తే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన అనే అంశంపై సమగ్రంగా పరిశీలించి, కూలీల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేలా నిబంధనలకు విరుద్ధంగా పురుగుమందులు వినియోగించిన బాధ్యులపై చర్యలు తీసుకుంటారా లేదా అన్నది వేచి చూడాలి.

## ఎన్నికల వరకే రాజకీయాలు

**అభివృద్ధి పనులు అందరకీ సమానమే**

**- కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్**



**కల్లూరు, ఆగస్టు 12 (తెలంగాణ వాణి):**
కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోగల 15వార్డ్ లో 14వార్డ్ వార్డ్ కౌన్సిలర్ రేష్మ ఇంతియాజ్ ఇంటిముందు సీసీ రోడ్డు వేస్తున్న సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీలో ఇటీవల మంజూరైన అభివృద్ధి పనుల్లో భాగంగా15వార్డ్ లో కౌన్సిలర్ యాసా నాగమణి శ్రీకాంత్ ఆధ్వర్యంలో కులాలకు మతాలకు అతీతంగా మాత్రమే కాకుండా పార్టీలకతీతంగా సీసీ రోడ్లు రోడ్లు వేస్తున్న సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ముఖ్యఅతిథిగా పాల్గొని కౌన్సిలర్ యాసా నాగమణి శ్రీకాంత్‌ని అభినందిస్తూ మా పరిపాలన, పాలక మండలి తీరు చివరి వరకు ఇదే రీతిగా అందరినీ, అన్ని పార్టీల్ని సమ దృష్టితో చూస్తూ అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా పాలనా కొన సాగిస్తామని పేర్కొన్నారు. ఇ సందర్భంగా 14వ వార్డు కౌన్సిలర్ రేష్మా ఇంతియాజ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి , కృష్ణారెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ యాస నాగమణి శ్రీకాంత్, 14వ వార్డ్ కౌన్సిలర్ రేష్మ ఇంతియాజ్, 1వార్డ్ కౌన్సిలర్ జిల్లెల్ల స్వాతి, భాస్కర్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉస్మాన్, కల్లూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పొట్రూ అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు షాపుల వేలంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**రెండోసారి వేలంకు కౌన్సిల్ ఆమోదం.. అయినా**

**మళ్లీ వేలం ప్రతిపాదన**

**21వ డివిజన్ కార్పొరేటర్**

**చింతలపూడి శ్రావణి అభ్యంతరం**

**సుజాతనగర్, ఆగస్టు 12 (తెలంగాణ వాణి)**
సుజాతనగర్‌లోని నాలుగు దుకాణాల వేలంపాట వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ఇప్పటికే రెండుసార్లు వేలం నిర్వహించడంతోపాటు.. రెండోసారి వేలం అనంతరం కౌన్సిల్ ఆమోదం కూడా పొందినప్పటికీ, అదే షాపులకు మళ్లీ వేలం నిర్వహించేందుకు కార్పొరేషన్ అధికారులు సిద్ధమవుతున్న తీరుపై 21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రెండుసార్లు వేలం పూర్తయి, కౌన్సిల్ ఆమోదం పొందిన తర్వాత మళ్లీ వేలం నిర్వహించాల్సిన అవసరం ఏమిటో పరిశీలించాలని ఆమె కోరారు. మార్చిలో కౌన్సిల్ తీర్మానం మేరకు తొలిసారి నాలుగు షాపులకు వేలం నిర్వహించగా అత్యధికంగా బిడ్ చేసిన వారికి షాపులు దక్కాయి. అయితే అద్దె తక్కువగా వచ్చిందనే కారణంతో ఏప్రిల్‌లో మరోసారి వేలం నిర్వహించారు. రెండోసారి నిర్వహించిన వేలంలో మొదటికంటే అదనంగా మరికొంత పెంచి షాపులను దక్కించుకున్నారు. అనంతరం ఈ వేలం ప్రక్రియకు కౌన్సిల్ ఆమోదం కూడా లభించింది. బిడ్డర్లకు షాపుల కేటాయింపునకు సంబంధించిన నోటీసులు సైతం జారీ అయ్యాయి. అయితే తాజాగా ఆగస్టు



తెలంగాణ వాణి

నాలుగు షాపుల వేలంలో గందరగోళం...

రెండుసార్లు వేలం వేసి.. మళ్లీ వేలం ఎందుకు?
కార్పొరేషన్ తీరుపై అనుమానాలు..
సుజాతనగర్, ఆగస్టు 11 (తెలంగాణ వాణి) కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుజాతనగర్‌లో ఉన్న నాలుగు దుకాణాల వేలంపాట వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ఇప్పటికే రెండుసార్లు వేలం నిర్వహించి, షాపులు ఖరారు చేసిన అధికారులు తాజాగా మరోసారి వేలం నిర్వహించేందుకు సిద్ధమవుతుండటంతో అసలు కార్పొరేషన్‌లో ఏం జరుగుతోందనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. మార్చి నెలలో కౌన్సిల్ తీర్మానం మేరకు తొలిసారి షాపుల వేలం నిర్వహించారు. ఆ వేలంలో పాల్గొన్న వారు అత్యధిక బిడ్‌లతో షాపులను దక్కించుకున్నారు. అనంతరం అద్దె తక్కువగా వచ్చిందనే కారణంతో ఏప్రిల్‌లో మళ్లీ వేలం నిర్వహించారు. ఈ రెండో వేలంలోనూ గతంలో విజేతలుగా నిలిచిన వారే నెలకు అదనంగా రూ.500 చొప్పున పెంచి మళ్లీ షాపులను దక్కించుకున్నారు. అనంతరం వారికి షాపుల కేటాయింపునకు సంబంధించిన నోటీసులు కూడా జారీ అయ్యాయి. అయితే, జూన్ నెలలో ఈ షాపుల అద్దె, కేటాయింపులకు సంబంధించిన ప్రతిపాదనను కౌన్సిల్ ఆమోదించింది. ఒకసారి కౌన్సిల్ ఆమోదం పొందిన తీర్మానాన్ని మళ్లీ ఆగస్టు నెల కౌన్సిల్ సమావేశంలో మరోసారి ప్రతిపాదనగా తీసుకురావడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఇప్పటికే కౌన్సిల్ ఆమోదం పొందిన అంశాన్ని తిరిగి సభ ముందుకు తీసుకురావడంలో ఆంతర్యమేంటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.
ఇదిలా ఉండగా, ఇప్పుడు మళ్లీ అదే షాపులకు మరోసారి వేలం నిర్వహిస్తామని అధికారులు చెబుతుండటంతో ఇప్పటికే షాపులు దక్కించుకున్న బిడ్డర్లలో తీవ్ర ఆందోళన నెలకొంది. రెండుసార్లు నిర్వహించిన వేలాల తర్వాత నోటీసులు జారీ చేసి, కౌన్సిల్ ఆమోదం కూడా పొందిన వ్యవహారాన్ని తిరిగి మొదటికి తీసుకురావడం వెనుక రాజకీయ ఒత్తిడిలు కారణమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెండుసార్లు నిర్వహించిన వేలాలను ఏ కారణంతో పక్కన పెట్టారు? ఇప్పటికే నోటీసులు అందుకున్న బిడ్డర్ల పరిస్థితి ఏమిటి? కౌన్సిల్ ఆమోదించిన తీర్మానాన్ని తిరిగి ఎందుకు తెరపైకి తెచ్చారు? దీని వెనుక రాజకీయ ఒత్తిడిలు పనిచేశాయా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై మున్సిపల్ అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాలని, ఇప్పటికే ఖరారైన వేలాలను రద్దు చేయాలనుకుంటే దానికి గల చట్టపరమైన కారణాలను ప్రజల ముందుంచాలని స్థానికులు, బిడ్డర్లు కోరుతున్నారు.

epaper.telanganavanidaily.com
12 Aug 2026 - Page 1

కౌన్సిల్ సమావేశంలో అదే నాలుగు షాపులకు మరోసారి వేలం నిర్వహించే ప్రతిపాదన రావడం చర్చనీయాంశంగా మారింది. ఒకసారి కాదు.. రెండుసార్లు వేలం నిర్వహించి, రెండోసారి వేలం అనంతరం కౌన్సిల్ ఆమోదం పొందిన తర్వాత మళ్లీ వేలం ఎందుకు నిర్వహించాలనుకుంటున్నారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికే కౌన్సిల్ ఆమోదం పొందిన వేలం ప్రక్రియను పక్కన పెట్టడానికి కారణాలేమిటన్నది అధికారులే స్పష్టం చేయాల్సి ఉంది.

**కౌన్సిల్ ఆమోదం తర్వాత కూడా..?**
రెండోసారి వేలం పూర్తయిన తర్వాత కౌన్సిల్ ఆమోదం పొందిన నేపథ్యంలో ఆ ప్రక్రియను మళ్లీ ఎందుకు తెరపైకి తెస్తున్నారన్నది ప్రధాన ప్రశ్నగా మారింది. ఇప్పటికే విజయవంతమైన బిడ్డర్లకు నోటీసులు జారీ చేసిన తర్వాత మళ్లీ వేలం నిర్వహిస్తే వారి పరిస్థితి ఏమిటన్నది కూడా ప్రశ్నార్థకంగా మారింది. కార్పొరేషన్ ఆదాయం పెంచడమే లక్ష్యమైతే.. రెండోసారి వేలం సమయంలోనే అద్దెను పెంచే అవకాశం ఎందుకు కల్పించలేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. వేలం ప్రక్రియ పూర్తయి, కౌన్సిల్ ఆమోదం పొందిన తర్వాత తిరిగి అదే షాపులకు వేలం నిర్వహించేందుకు ఉన్న నిబంధనలు, చట్టపరమైన కారణాలను అధికారులు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

**కలెక్టర్ జోక్యం కోరుతూ..**
ఈ వ్యవహారంపై 21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో అంశం అధికారికంగా చర్చకు వచ్చింది. మొదటి, రెండో వేలానికి సంబంధించిన రికార్డులు, కౌన్సిల్ తీర్మానాలు, రెండోసారి వేలం అనంతరం పొందిన ఆమోదం, బిడ్డర్లకు జారీ చేసిన నోటీసులను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని ఆమె కోరినట్లు సమాచారం. ఇప్పటికే వేలం పూర్తయి, కౌన్సిల్ ఆమోదం పొందిన ప్రక్రియను రద్దు చేసి మళ్లీ వేలం నిర్వహించాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందో అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. కలెక్టర్ జోక్యంతో ఈ వ్యవహారానికి తెరపడుతుందా.. లేక మళ్లీ వేలం కొనసాగుతుందా అన్నది వేచి చూడాల్సి ఉంది.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలి

**ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ దివాకర టీఎస్**





**ఖమ్మం, ఆగస్టు 12 (తెలంగాణ వాణి):**
ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ లబ్ధిదారులకు సూచించారు. బుధవారం ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్లలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పురోగతి, ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పునాదులు, గోడలు, స్లాబ్, తుదిదశలో ఉన్న ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాలు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సహాయం అందించి నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఆర్డీవో శ్రీనివాస్, అర్బన్ తహసీల్దార్ జయచంద్ర, ఈఈ జగ్గారావు, హౌసింగ్ ఏఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**పాఠశాల విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి**

**29 డిమాండ్లతో యూఎస్‌పీసీ దశలవారీ ఉద్యమ కార్యాచరణ**

**తల్లాడ, ఆగస్టు 12 (తెలంగాణ వాణి):**
ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు 29 డిమాండ్లతో రూపొందించిన కార్యాచరణలో భాగంగా తల్లాడ తహసీల్దార్ కరుణాకర్‌రెడ్డికి ఉపాధ్యాయులు వినతిపత్రం సమర్పించారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీని ప్రకటించి 2023 జూలై 1 నుంచి అమలు చేయాలని, ఆరు విడతల డీఏలను విడుదల చేయాలని, ఉద్యోగుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని కమిటీ కోరింది. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, మౌలిక వసతులు మెరుగుపరచాలని కోరింది. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని, విద్యాశాఖలో ఖాళీగా ఉన్న అధికారుల పోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేసింది. ఉపాధ్యాయులపై అదనపు, బోధనేతర పనిభారం తగ్గించి బోధనకు ఎక్కువ సమయం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష తదితర విభాగాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను మెరుగుపరచాలని కోరింది. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని యూఎస్‌పీసీ హెచ్చరించింది. ఆగస్టు 19న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, ఆగస్టు 29న హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించింది. కార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు షేక్ లాల్ సయ్యద్, తాలూరి శ్రీనివాసరావు, ఇమ్మానియేల్, రాజు, రఫీ, వెంకట కిషోర్, కడాలి జగదీష్, ఇందుప్రియ, ప్రగతి కుమారి, మురళీకృష్ణ, రామకృష్ణస్వామి, మల్లయ్య, స్వరాజ్యలక్ష్మి, వింధ్య, రత్నకుమారి, గోపాల్, పద్మ, పాషా తస్రునిషా తదితరులు పాల్గొన్నారు.



RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
గురువారం । 13 । ఆగస్టు । 2026

# వైరా ఫోటోగ్రాఫర్స్ అధ్యక్ష కార్యదర్శులుగా బట్ట కృష్ణ, కాకాటీ వినోద్ కుమార్ ప్రసన్న



**వైరా, ఆగస్టు 12 (తెలంగాణ వాణి):**
ఖమ్మం జిల్లా వైరా మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక బుధవారం వైరాలోని గిరిజన సంక్షేమ భవన్‌లో నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యులు ఎక్కిరాల శ్రీనివాసరావు, నాయకత్వంలో జరిగిన ఈ ఎన్నికల్లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా బట్ట కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కాకాటి వినోద్ కుమార్, కోశాధికారిగాతేలపుట్ట ప్రసన్న ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు బట్ట కృష్ణ మాట్లాడుతూ ఫోటో, వీడియోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధికి సభ్యులందరి సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.నూతన కమిటీలో గౌరవ అధ్యక్షుడిగా ఏపూరి రాజారావు, ఉపాధ్యక్షులుగా ఎల్లంపల్లి రవి, చీకటిమల్లి చలపతిరావు, సహాయ కార్యదర్శులుగా తడికమల వెంకటేశ్వరరావు, బత్తుల విజయ్, కుటుంబ భరోసా నిర్వాహకులుగా కొత్తపల్లి వెంకటేశ్వరరావును ఎన్నుకున్నారు. అలాగే కమిటీ సభ్యులను కూడా ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో ముత్యాల నాగేశ్వరరావు, తేలపుట్ట నాగేశ్వరరావు, ఆదూరి ప్రభాకర్, ఆదూర్ కిరణ్, తడికమల్ల వెంకటేశ్వర్లు, ఎక్కిరాల బాబురావు, రాంబాబు, ప్రవీణ్, గొడ్ల ప్రశాంత్ తాండ్ర శీను , దావీదు నవీన్ ప్రభ, మనీ ఆనంద్ కిషోర్, అనిల్, సతీష్, అయ్యప్ప, గద్వాల రవి, రేచర్ల నాగరాజు, సనా శ్రీను, అజయ్ తదితర ఫోటో, వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీల అడ్డగోలు వైద్యంపై పర్యవేక్షణ కరువు

**ఎంబీబీఎస్ వైద్యుల తరహాలో ఇంజక్షన్లు, సెలైన్లు, యాంటీబయాటిక్స్ వినియోగం**
**కనీస అర్హత లేకున్నా సెంటర్లు.**
**ఒకే కుటుంబంలో నలుగురైదుగురు**
**రెఫరల్ పేరుతో 4050 శాతం వరకు కమీషన్ల ఆరోపణలు**
**అధిక మోతాదులతో అనారోగ్యం.. మరణాల**
**ఆరోపణలపైనా దర్యాప్తు ఏదీ?**




**సుజాతనగర్, ఆగస్టు 12 (తెలంగాణ వాణి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలో కొందరు ఆర్ఎంపీల వైద్యం హద్దులు దాటుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కనీస వైద్య అర్హత లేకున్నా సెంటర్లు నిర్వహిస్తూ.. ఎంబీబీఎస్ వైద్యుల తరహాలో ఇంజక్షన్లు, సెలైన్లు, యాంటీబయాటిక్స్ వినియోగిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. వైద్య సేవలపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడటంతోనే ఈ వ్యవహారం యథేచ్ఛగా సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**సెలైన్లు.. ఇంజక్షన్లే చికిత్స?**
సాధారణ జ్వరం, ఒళ్లు నొప్పులు వంటి సమస్యలతో వచ్చే రోగులకు సైతం కొందరు ఆర్ఎంపీలు ఇంజక్షన్లు ఇవ్వడం, సెలైన్ బాటిళ్లు ఎక్కించడం, యాంటీబయాటిక్స్ వినియో గించడం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రోగి వయసు, బరువు, ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకోకుండా మందులు, ఇంజక్షన్లు వినియోగిస్తే తీవ్ర దుష్ప్రభావాలు తలెత్తే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ఒకే కుటుంబంలో నలుగురైదుగురు..**
మండలంలోని కొన్ని ప్రాంతాల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురైదుగురు వ్యక్తులు ఆర్ఎంపీలుగా చెలామణి అవుతూ వేర్వేరుసెంటర్లు నిర్వహిస్తున్నారనేఆరోపణలు వినిపిస్తున్నాయి. వారి విద్యార్హతలు, వైద్యం చేసేందుకు ఉన్న అనుమతులు, సెంటర్ల నిర్వహణకు సంబంధించిన నిబంధనలను అధి కారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతు న్నారు.

**రెఫరల్ పేరుతోనూ వసూళ్లే?**
రోగి పరిస్థితి విషమంగా ఉందంటూ కొత్తగూడెం, ఖమ్మం పట్టణాల్లోని ఆస్పత్రులకు కొందరు ఆర్ఎంపీలు రెఫర్ చేస్తున్నారని.. అక్కడ చికిత్స కోసం వెళ్లిన రోగుల నుంచి రెఫరల్ పేరుతో 40 నుంచి 50 శాతం వరకు కమీషన్లు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపితే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని స్థానికులు అంటున్నారు.

**ప్రాణాల మీదకు వస్తే.. సెటిల్‌మెంట్లేనా?**
అధిక మోతాదుల్లో మందులు లేదా ఇంజక్షన్లు ఇవ్వడం వల్ల రోగులు తీవ్ర అస్వస్థతకు గురైన సందర్భాలు ఉన్నాయని స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరీ విషమించి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు జరిగినా.. కుటుంబ సభ్యులకు ఎంతో కొంత డబ్బు ముట్టజెప్పి వ్యవహారాన్ని సెటిల్ చేసుకుంటున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు పరిహారం ఇచ్చి విషయం సద్దుమణిగేలా చేస్తున్నారనే ఆరోపణలు నిజమైతే.. ఇంతకంటే ప్రమాదకరమైన పరిస్థితి మరొకటి ఉండదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఒకసారి కాదు.. మళ్లీ మళ్లీ**
ఇలాంటి ఆరోపణలు అప్పుడప్పుడు తెరపైకి వస్తున్నా.. కొద్దిరోజులకు పరిస్థితి మళ్లీ యథావిధిగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు. ఘటన జరిగినప్పుడు రాజీ.. ఆ తర్వాత మళ్లీ అదే తరహాలో వైద్యం కొనసాగుతున్నదన్న విమర్శలు ఉన్నాయి. దీంతో అర్హతకు మించి వైద్యం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు, అనుమతులు లేని సెంటర్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలన్న డిమాండ్ పెరుగుతోంది.

**అధికారులు మేల్కొనేనా?**
సుజాతనగర్ మండలంలోని ఆర్ఎంపీ సెంటర్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి.. సెంటర్ల అర్హతలు, వైద్యుల విద్యార్హతలు, వినియోగిస్తున్న మందులు, ఇంజక్షన్లు, సెలైన్ల వివరాలను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా అధిక మోతాదుల మందుల వినియోగం, రోగుల ప్రాణాలకు ముప్పు కలిగించే చికిత్సలపై ఫిర్యాదులు వస్తే వాటిని తీవ్రంగా పరిగణించి విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ఒక్క ప్రాణం పోయిన తర్వాత పరిహారంతో సమస్యను ముగించే బదులు.. ముందే నిఘా పెట్టి అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అభివృద్ధి ప్రణాళికపై అధికారుల సమావేశం



**జూలూరుపాడు, ఆగస్టు 12 (తెలంగాణ వాణి):**
202627 ఆర్థిక సంవత్సరానికి మండల అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై జూలూరుపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో తాళ్లూరి రవి అధ్యక్షతన బుధవారం మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలు, అందుబాటులో ఉన్న నిధులు, ప్రతిపాదిత పనులు, అవసరమైన నిధులు, శాఖల మధ్య సమన్వయంతో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. గ్రామాల అవసరాలను గుర్తించి, వివిధ శాఖల నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఎంపీడీవో సూచించారు. ఆయా శాఖల పరిధిలో చేపట్టాల్సిన పనుల వివరాలను మండల అభివృద్ధి ప్రణాళికలో పొందుపరచాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో ఎంపీవో తులసీరామ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**గిరిజన సంప్రదాయాల నడుమ వనదేవతల**
**దర్శనానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు**
**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**



**ములుగు, ఆగస్టు 12 (తెలంగాణ వాణి):**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఈ నెల 16న మేడారం సమ్మక్కసారలమ్మ వనదేవతలను దర్శించుకోనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు.బుధవారం తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్కసారలమ్మ ఆలయ ప్రాంగణం, హెలిప్యాడ్, కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రాంతాలను జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి మేడారం చేరుకుని వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు



నిర్వహించనున్నందున ఆశీర్వచనాలు, శేషవస్త్రాల సమర్పణ, మొక్కులు చెల్లించే కార్యక్రమాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆలయ ఈవోను ఆదేశించారు.ఆలయ పరిసరాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్.. పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ వ్యర్థాలు, గ్రానైట్ రాళ్లను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. గార్డెనింగ్, ల్యాండ్‌స్కేపింగ్ పనులు చేపట్టి ఆలయ ప్రాంగణాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సూచించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద భద్రత, వాహనాల రాకపోకలు, పార్కింగ్, ప్రోటోకాల్ తదితర అంశాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యటన అనంతరం సీఎం కమాండ్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించనున్నందున అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటన విజయవంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

# పలు గ్రామాల్లో 2 గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేత



**తల్లాడ, ఆగస్టు 12 (తెలంగాణ వాణి):**
11 కేవీ అంజనాపురం ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా ఆగస్టు 13న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రాయల ప్రసాద్ తెలిపారు. అంజనాపురం, తెలగవరం, బిల్లుపాడు, జగన్నాథ పురం, కొత్త వెంకటగిరి, రామచంద్రాపురం, గాంధీనగర్ తండా గ్రామాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

# గిరిజన బాలికపై లైంగిక దాడి.. నిందితుడిపై పోక్సో కేసు



**కొత్తగూడెం, ఆగస్టు 12 (తెలంగాణ వాణి)**
16 ఏళ్ల గిరిజన బాలికను అపహరించి, నిర్బంధించి లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో కొత్తగూడెం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం మహబూబాబాద్ జిల్లాకు చెందిన బాలిక మార్చిలో కొత్తగూడెంలోని బంధువుల ఇంటికి వచ్చిన సమయంలో గాజులరాజం బస్తీకి చెందిన షేక్ సమీర్ (24) ఆమెను మాయమాటలు చెప్పి తీసుకెళ్లినట్లు తెలిసి బాలిక తల్లితండ్రులు స్థానిక 3టౌన్ లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాలికతో మహబూబాబాద్ వెళ్లిన సమీర్ తన కుటుంబ సభ్యుల సహకారంతో ఓ గదిలో బాలికను నిర్బంధించి లైంగిక దాడికి పాల్పడి బాలికను చిత్రహింసలకు గురిచేసాడు. నిందితుడి చెర నుంచి తప్పించుకున్న బాలిక కుటుంబ సభ్యుల వద్దకు చేరుకుని జరిగిన విషయం చెప్పడంతో బాధితురాలి కుటుంబికులు 3టౌన్ పోలీసులను ఆశ్రయించారు. వైద్య పరీక్షల్లో ఆమె మూడు నెలల గర్భవతిగా నిర్ధారణ కావడంతో బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కొత్తగూడెం త్రీటౌన్ పోలీసులు గతంలో నమోదైన అపహరణ కేసును పోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసుగా మార్చారు. డీఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఎస్ఐఆర్ తదుపరి దశకు సన్నద్ధం కావాలి

**ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా.. అక్టోబర్ 19న తుది జాబితా**
**నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత ధ్రువపత్రాలు సమర్పించాలి: కలెక్టర్ దివాకర టీఎస్**

**ఖమ్మం, ఆగస్టు 12 (తెలంగాణ వాణి):**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా జిల్లాలో తొలి దశను విజయవంతంగా పూర్తి చేశామని, తదుపరి దశకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించి, అక్టోబర్ 15 వరకు వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. అక్టోబర్ 19న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు వెల్లడించారు.

**10.85 లక్షల ఫారాల డిజిటలైజేషన్**
జిల్లాలో మొత్తం 10,85,927 ఎన్యూమరేషన్ ఫారాలు (87.31 శాతం) డిజిటలైజేషన్ పూర్తయినట్లు కలెక్టర్ తెలి



పారు. సుమారు 43,131 ఫారాలు మ్యాపింగ్ కాలేదని, సంబంధిత ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేస్తామని చెప్పారు. నోటీసులు అందుకున్న వారు ఎన్నికల సంఘం సూచించిన ధ్రువపత్రాల్లో నిబంధనలకు అనుగుణంగా అవసరమైన ఆధారాలను సమర్పించాలన్నారు.

**1.32 లక్షల అనామలీస్ గుర్తింపు**
ఎస్ఐఆర్ డేటాలో 1,32,736 అనామలీస్ గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. పేర్ల స్పెల్లింగ్‌లో తేడాలు, తల్లిదండ్రులుపిల్లల మధ్య వయస్సు వ్యత్యాసం తదితర కారణాలతో ఇవి గుర్తించినట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో విచారణ అనంతరం వాస్తవాలను నిర్ధారించి అవసరమైన సవరణలు చేపడతామని తెలిపారు.

**1.57 లక్షల మంది ఫారాలు సమర్పించలేదు**
జిల్లాలో 1,57,854 మంది ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి సమర్పించలేదని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయి విచారణలో 33,380 మంది మరణించినవారు, 11,004 మంది డబుల్ ఓటర్లు, సుమారు 1.01 లక్షల మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లినట్లు గుర్తించామని చెప్పారు. మిగిలిన వారి వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి ముసాయిదా జాబితాలో తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**అర్హులైన ఓట ర్లకు మరో అవకాశం**
ఫారం సమర్పించని అర్హులైన ఓటర్లకు ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు మరో అవకాశం కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అవసరమైన డిక్లరేషన్, వివరాలు, ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే అర్హులు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఎన్యూమరేషన్ వివరాలు సరిపోలని లేదా గత ఎస్ఐఆర్ జాబితాలో వివరాలు అందుబాటులో లేని ఓటర్లకు ఈఆర్ఓలు నోటీసులు జారీ చేస్తారని చెప్పారు.ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు.సమావేశంలో కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ పర్యవేక్షకులు రాజు, డీటీ అన్సారీ, సంబంధిత అధికారులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మినీ టీ-వర్క్స్ కేంద్రం ఏర్పాటుకు సమగ్ర కార్యాచరణ

**కలెక్టర్ దివాకర టీఎస్**

**ఖమ్మం, ఆగస్టు 12 (తెలంగాణ వాణి):**
మధిరలో మినీ టీ-వర్క్స్ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అన్ని అంశాలను పరిశీలించి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీజ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, టీ-వర్క్స్ సీఈఓ తనికెళ్ల జోగిందర్‌తో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో తయారీ, సాంకేతికత, ఆవిష్కరణలపై ఆసక్తిని పెంపొందించేలా కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు. మధిరలో గుర్తించిన టీ-వర్క్స్ కేంద్రానికి సమీపంలోని 20 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించి, 8, 9వ తరగతి విద్యార్థులకు టీ-వర్క్స్ ఆధ్వర్యంలో శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. విద్యార్థులకు తరగతి గది శిక్షణతో పాటు తయారీ యూనిట్లు, వర్క్‌షాపులకు ఫీల్డ్ విజిట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఐటీఐ, డిప్లొమా, ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రాజెక్టులను స్వయంగా రూపొందించేలా ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. ఆలోచనను గుర్తించడం నుంచి ప్రాజెక్టు రూపకల్పన, తయారీ, పరీక్ష వరకు విద్యార్థులు స్వయంగా పాల్గొనేలా ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వాలని సూచించారు.మినీ టీ-వర్క్స్ కేంద్రం ఏర్పాటుకు సుమారు 1,500 నుంచి 2,000 చదరపు అడుగుల స్థలం అవసరమని టీ-వర్క్స్ సీఈఓ తనికెళ్ల జోగిందర్ వివరించారు. కేంద్రం నిర్వహణకు సీఎస్ఆర్ సంస్థలు, పరిశ్రమల సహకారం తీసుకోవాలని సూచించారు.కేంద్రం ఏర్పాటుకు స్థలం, పాఠశాలల ఎంపిక, విద్యార్థుల భాగస్వామ్యం, సీఎస్ఆర్, పరిశ్ర



మల సహకారం తదితర అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో టీ-వర్క్స్ ప్రతినిధులు, జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం, వివిధ శాఖల అధికారులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, మధిర మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.